జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 25 సెప్టెంబర్ 2024



# జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణకు 100 రోజుల సమయం
- నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నూతన డిజైన్ రూపకల్పన
- ఖమ్మం నగర ఓఆర్ఆర్ కు అవసరమైన సర్వీస్ రోడ్ల ఏర్పాటుకు చర్యలుl%శ్రీ
- అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఉమ్మడి ఖమ్మం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు,
- ఖమ్మం ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల నిర్మాణంపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల

# ప్రజాజ్యోతి వార్త కథనానికి స్పందన



ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి...

మేఘాశ్రీ హాస్పిటల్ సీజ్....

హాస్పిటల్ అనుమతి ఒకచోట.. నిర్వహణ మరొకచోట

నిబంధన పాటించకుండా నడుస్తున్న హాస్పిటల్

7 లో


ప్రజాజ్యోతి

మేఘ శ్రీ హాస్పటల్‌పై చర్యలకు అధికారుల నిర్లక్ష్యం !



# తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలి


- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పాఠశాలకు అవసరమైన 3 ఫేజ్ విద్యుత్ సరఫరాకు చర్యలు
- 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా 604 సైకిళ్ళ పంపిణీ
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతుల గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**కూసుమంచి సెప్టెంబర్24 ప్రజా జ్యోతి**

తల్లిదండ్రులు పెట్టుకున్న ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి రూ. 23.50 లక్షల అంచనా విలువతో చేపట్టిన జిల్లా పరిషత్ హైస్కూల్ అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల పట్ల ప్రజలకు ఉన్న చులకన భావం మరిపించే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివినప్పటికీ మంచి భవిష్యత్తు ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు విశ్వసించి కూసుమంచి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 936 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇది చాలా సంతోషమని, దీనికి కారణమైన ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులకు మంత్రి అభినందనలు తెలిపారు. పాఠశాలకు అవసరమైన 3 ఫేజ్ కరెంట్ రెండు మూడు రోజులలో అందించడం జరుగుతుందని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించిన విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులతో విస్తృత స్థాయి - మిగతా3లో



# స్వచ్ఛభారత్ లో పాల్గొన్న జిల్లా జడ్జి... మారగాని శ్రీనివాసరావు.



సత్తుపల్లి సెప్టెంబర్24 ప్రజా జ్యోతి.: హైకోర్టు ఆదేశాల మేరకు, స్వచ్ఛభారత్ వారోత్సవాల్లో భాగంగా, సత్తుపల్లి కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణం మొత్తం, జడ్జీలతో కలిసి పరిశుభ్రం చేశారు. కోర్టులో ఉన్న పిచ్చి మొక్కలు డిస్పోజల్ గ్లాసులు, చెత్తాచెదారాలు తొలగించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, అప్పుడప్పుడు ఇలా చేసుకుంటే పరిసరాల పరిశుభ్రంగా ఉంటాయని, అంటు వ్యాధులు దూరమవుతాయని, పరిశుభ్రత తోనే ఆరోగ్యం, రోగాలు దరి చేరవు అని అన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సివిల్ జడ్జి షేక్ మీరా సాహెబ్ , కోర్టు ఏవో బోయినపల్లి రవికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడమ్స్, సెక్రటరీ రమేష్, న్యాయవాదులు జానకి రామారావు, కృష్ణ ప్రసాద్, వెంకట కృష్ణ, కటారపు దాసు, దర్గావలి, సాంబశివరావు, గోపాల్ రావు,సయ్యద్ మహమ్మద్ పాషా, రవీంద్ర కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ తిరు హృదయ దేవాలయ వార్షికోత్సవ వేడుక






సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 24: (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో నిర్మించిన మౌంట్ కార్మెల్ చర్చ్ తిరు హృదయ దేవాలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విచారణ గురువులు ఆహ్వానం మేరకు ప్రధాన అర్చకులుగా రెవ"ఫాదర్ అగస్టిన్ సహాయక గురువులుగా రెవ"ఫాదర్ అజయ్, రెవ" ఫాదర్ తంబి, రెవ"ఫాదర్ సురేష్ హాజరై చర్చి వార్షికోత్సవ పండుగను ప్రార్థనలో నడిపించారు. గురువులకు సంఘ యువతులు కోలాట నృత్యాలతో క్రైస్తవ గీతాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేడుకకు హాజరైన గురువులను సత్కరించి ప్రేమ విందులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సుపీరియర్ రెవ" ఫాదర్ కృప, విచారణ సహాయ గురువులు రెవ"ఫాదర్ జార్నేష్, కన్యకా స్త్రీలు (సిస్టర్స్) సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి.

## డిఆర్డిఓ ఏపీడి నూరుద్దీన్.



కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి:మహిళలను ఆర్థికంగా అభి వృద్ధి చెయడమే సెర్ప్(గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ)లక్ష్యమని డి ఆర్ డి ఓ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ మొహమ్మద్ నూరుద్దీన్ అన్నారు.సింగరేణి మండల కేంద్ర ం లోని ఇందిరా క్రాంతి పథకం కార్యా లయంలో మంగళవారం సేర్ఫ్ ఉద్యో గులు, విఓఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను మరింత అభివృద్ధి లోకి తీసుకువచ్చేందుకు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా ఇందిరా మహిళ శక్తి అనే పథకం ద్వారా ప్రతి సభ్యురాలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తుందన్నారు. స్వయం సహాయక సంఘంలో సభ్యురాలుగా ఉన్న ప్రతి మహిళను వ్యాపారస్తులుగా మార్చాలన్నది ఈ పథకం ఉద్దేశమన్నారు.ఇందులో రుణం తీసుకున్న సభ్యులకు అప్పు పై రూ.2 లక్షలు,ప్రమాద భీమాగా రూ.10 లక్షల ను అందజేయడం జరుగు తుందన్నారు.అదనపు ఉపాధిలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల యూనిఫామ్, మధ్యాహ్న భోజన పనులను గ్రామ సంఘాలకు అప్ప గించడం జరిగిందన్నారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల పథ కంలో భాగంగా గ్రామ సమాఖ్య అధ్యక్షులను పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా నియమించి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా సింగరేణి మండలంలో 900 మంది మహిళా సంఘ సభ్యులకు లబ్ధి చేకూరుతుందన్నారు.రుణాలు మంజూరు చేసిన ప్రతి సభ్యురాలు వివరాలను లోకేష్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. లిఐదుగురు వివోఏలను విధుల నుండి తొలగింపులి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఐదుగురు వివోఏలను విడులనుండి తొలగించినట్లు ఏపీ డి తెలిపారు.లోకోస్ యాప్ లో సభ్యుల వివరాలను నమోదు చేయడంలో వీరు వెనుకంజులు ఉండడం వల్ల లబ్ధిదారులు నష్టపోతున్నారన్నారు. క్రమశిక్షణ చర్యలు కింద ఐదుగురు వివో ఏ లను తొలగించి వారి స్థానంలో మిగతా వారికి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. ఏపీడి వెంట ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వరరావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కారేపల్లి పెద్ద చెరువును కాపాడాలని పొంగులేటి కి వినతి.



కారేపల్లి, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి : సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి పెద్ద చెరువు అలుగు కబ్జా చేసిన వారిని తొలగించి, చెరువు అలుగు పారకాన్ని పునురుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని కారేపల్లి మత్స్య శాఖ కమిటీ కోరింది. మంగళవారం ఖమ్మంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించారు. స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆ చెరువును కాపాడుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువులను కాపాడాల్సిన బాధ్యత మత్స్య శాఖ తో పాటు రైతులు ,ప్రజలదేనని అన్నారు . చెరువులను కాపాడుకుంటేనే పశుపక్షాదులతోపాటు పర్యావరణం చల్లగా ఉంటుందని అన్నారు.భావి తరాల కోసం అందరూ సమిష్టిగా పని చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం పెద్దలతో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సభకు తరలి వెళ్లిన కారేపల్లి మండల డీలర్లు.



కారేపల్లి, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి:తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పటాన్ చెరువులో మంగళవారం జరిగే బహిరంగ సభకు సింగరేణి మండలంలోని రేషన్ డీలర్లు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సింగరేణి మండల రేషన్ డీలర్ల సంఘం నాయకుడు ధారావత్ భద్రు నాయక్ మాట్లాడుతూ రేషన్ డీలర్లకు రూ. 5000 ల గౌరవ వేతనం, క్వింటాకురూ 300 ల కమిషన్ ఇస్తామని ఎన్నికల హామీలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు. అయితే 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం హామీలు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులో మంగళవారం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసుకున్నామని, అందులో కార్యాచరణ ప్రకటించుకుంటా మన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళనలను తీవ్రతరం చేస్తామన్నారు. బహిరంగ సభకు కారేపల్లి మండలంలోని 41 గ్రామపంచాయతీలకు చెందిన రేషన్ డీలర్లు తరలి వెళ్లారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీకి అర్హత సాధించిన సాయిస్ఫూర్తి డి.ఏ.వి స్కూల్ విద్యార్థిని.




సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 24: (ప్రజా జ్యోతి) ఖమ్మం నగరంలో నిర్వహించిన రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ 2024 విభాగంలో మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి డి.ఏ.వి స్కూల్ విద్యార్థిని శ్లోక కిరణ్ ఘనత ఘనపరిచి విజయం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు తణుకు శేష సాయి శ్రీ మాట్లాడుతూ విద్యార్థిని శ్లోకా కిరణ్ అండర్ 7,9 , లాప్ (200 మీటర్స్) విభాగంలో సిల్వర్ మెడల్, రోడ్ 3 (100 మీటర్లు) విభాగంలో గోల్డ్ మెడల్ గెలుపొంది రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థిని శ్లోక కిరణ్ తండ్రి పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.కిరణ్ కోచ్ కే.కుమారస్వామి, పి.డి.ఎం రామిశెట్టి లను అభినందించారు. ఘనత కనబరిచిన విద్యార్థిని శ్లోక కిరణ్ ను సాయిస్ఫూర్తి హరనరి చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి (మాజీ ఎం.పీ), జోన్-ఏ రీజనల్ ఆఫీసర్ జి.ఆర్.కె ప్రసాద్, సాయిస్ఫూర్తి కళాశాల చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అన్విదా, సాయిస్ఫూర్తి కళాశాల ప్రిన్సిపల్ శేషారత్న కుమారి అభినందించారు.

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన మంత్రి తుమ్మల





పెసల కొనుగోలు కేంద్రం వద్ద కొనుగోళ్లు పరిశీలన

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి: రైతులకు గిట్టుబాటు ధర విషయంలో మార్కెట్ అధికారులు అప్రమత్తం గా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశించారు. మంగళవారం ఖమ్మం మార్కెట్ ను ఆకస్మికంగా పరిశీలించారు. ఖమ్మం మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా అప్ గ్రేడ్ చేస్తాం. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలు గిట్టుబాటు కు అమ్ముకోవడం లో మార్కెట్ లో సౌకర్యాలు ఉండాలి. రైతులు ప్రయోజనాల విషయంలో రాజీ పడుద్దని ఆయన చెప్పారు.

## వైభవంగా అన్నారుగూడెంలో మాసోత్సవాలు..





### ఆకట్టుకున్న ప్రదర్శనలు, కార్యక్రమాలు..

తల్లాడ, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో పోషన మాసోత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని, పిల్లల బరువు ప్రతినెలా తప్పని సరిగా చూపించుకొని వారు బరువు తక్కువగా ఉన్న పిల్లలను,అవసరమైతే పీహెచ్సీ కి పంపించి ఆరోగ్య పరీక్షలు చేపించాలని సూచించారు. అనంతరం గర్భిణి స్త్రీల కు సీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిఓపి మహాబుబుఅలీ, సూపర్ వైజర్ సత్యవతి, పోషన్ ట్రాకర్ బిసి హరీష్, పల్లెదవకాన డాక్టర్ గోపి, సెక్రెటరీ వెంకటేశ్వరరావు, హెచ్ఎం గిరిజ, స్కూల్ టీచర్లు , కిశోర బాలికలు, అంగన్వాడి టీచర్లు ,ఆయాలు పాల్గొన్నారు.

## బీటెక్ ఫలితాలలో మిస్ట్ కళాశాల విద్యార్థుల ప్రతిభ.



సత్తుపల్లి సెప్టెంబర్24 ప్రజా జ్యోతి.: జే.ఎన్.టి.యు ప్రకటించిన బీటెక్ ద్వితీయ సంవత్సరం 2వ సెమిస్టర్ ఫలితాలలో మిస్ట్ కళాశాల విద్యార్థులు ప్రతిప కనపర్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మంగళవారం తెలిపారు. సివిల్ బ్రాంచ్ నుంచి ఎన్.అనిత 8.2 ప్రథమ స్థానంలో, కే.లతా శ్రీ 8.5 ద్వితీయ స్థానంలో, టీ.నరసింహారావు 7.3 తృతీయ స్థానంలో, ఎలక్ట్రికల్ విభాగం నుండి కే.గౌతమి 8.5 ప్రథమ స్థానంలోనూ, ఎన్.నితీష్ చౌదరి 7.95 ద్వితీయ స్థానంలోనూ, సిహెచ్.సింహాద్రి 7.7 తృతీయ స్థానంలోనూ, ఎలక్ట్రానిక్స్ విభాగం నుండి బి.తేజశ్రీ 9.25 ప్రథమ స్థానంలోనూ, షేక్.ఈశ్రత్ అర8.65 ద్వితీయ స్థానంలోనూ, ఎండి.అమర్ అంజుమ్ తృతీయ స్థానంలోనూ, సి ఎస్ సి విభాగం నుండి పి.నాగజ్యోతి 8.8 ప్రథమ స్థానంలోనూ, ఆర్.అరుంధతి 8.5 ద్వితీయ స్థానంలోనూ, జి హిందూ శ్రీ, ఎం.అమూల్య, సిహెచ్.కృష్ణకుమారి 8.35 తృతీయ స్థానంలోనూ, సి ఎస్ ఎం విభాగం నుండి పి.ఉష8.05, ప్రథమ స్థానంలోనూ, డి.సూర్య ప్రకాష్, ఎం.మహేంద్ర7.90 ద్వితీయ స్థానంలోనూ, ఎం.ఉషారాణి 7.6 తృతీయ స్థానంలోనూ, మైనింగ్ విభాగం నుండి ఆర్.శివ సుందర్ రావు 8.2 ప్రథమ స్థానంలోనూ, ఏ.లోకేష్ 7.75 ద్వితీయ స్థానంలోనూ, ఎలక్ట్రానిక్ విభాగం నుండి 10/10 జిపిఏ మార్కులు సాధించినవారు బి.తేజశ్రీ, ఎండి.అమీర్ అంజుమ్, 9 సబ్జెక్టులలో 100% మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రకటించిన ఫలితాలలో మీద 75% ఫలితాలు సాధించినందుకు గాను కళాశాల కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

## జూనియర్ లైన్మెన్ల కు అసిస్టెంట్ లైన్మెన్లగా పదోన్నతులు



ఎర్రుపాలెం, సెప్టెంబర్24, ప్రజా జ్యోతి :ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్లలో పనిచేస్తున్న జూనియర్ లైన్మెన్ లకు అసిస్టెంట్ లైన్మెన్లుగా ప్రమోషన్లు. ఎర్రుపాలెం సెక్షన్లో పెద్ద గోపవరం గ్రామంలో జూనియర్ గా పనిచేస్తున్న పగడాల వెంకటేశ్వర్లు, నర్సాపురం గ్రామం పంచాయతీలో పనిచేస్తున్న షేక్ అఖిల్, ఎల్ పాలెం మండల కేంద్రంలో లైన్మెన్ గా పనిచేస్తున్న తాళ్లూరి వంశీకృష్ణ, మామునూరు సెక్షన్ ములుగుమాడు గ్రామపంచాయతీలో జూనియర్ లైన్మె న్ గా పనిచేస్తున్న యెర్రం శెట్టి రాజేష్, చొప్పకట్లపాలెం గ్రామపం చాయతీలో జూనియర్ లైన్మెన్ గా పనిచేస్తున్న ఆకుల శ్రీనివాసరావు, అయ్యవారిగూడెం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పెరుమాళ్ళ వెంక టరమణారావు అసిస్టెంట్ లైన్మెన్ గా పదోన్నతి. వీరికి వైరా డివిజన్ ఆపరేషన్ డిఈ కె హీరాలాల్ పదోన్నతి పత్రాలను అందించారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం.

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదలను పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి



కూసుమంచి సెప్టెంబర్24 ప్రజా జ్యోతి : చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి కూసుమంచి మండలం హట్యాతండాలో పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 150 మీటర్ల క్రింద పెద్ద గండి పడిందని యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చామని, క్రింద ఉన్న యూటి వాల్ నీటిలో ఉండటం వల్ల డ్యామేజ్ కావడం, దీనిని అధికారులు గ్రహించలేని కారణంగా నీటి విడుదల చేస్తే యూటి కూలిపోవడం జరిగిందని అన్నారు. ఈ కారణాల వల్ల దిగువున ఉన్న రైతులకు సాగునీటి సరఫరా రెండు మూడు రోజులు ఆలస్యమైందని, యుద్ధ ప్రాతిపదికన గత 2 రోజుల నుంచి అధికార యంత్రాంగం ఇక్కడే ఉండి మరమ్మతు పనులు చేశారని మంత్రి తెలిపారు. మంగళవారం ఉదయం 500 క్యూసెక్కుల నుంచి మొదలు పెట్టి పెంచుకుంటూ మధ్యాహ్నం 1500 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నామని అన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పూర్తి స్థాయిలో 3200 క్యూసెక్కుల నీటి విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని అన్నారు. దేవుడి దయ వల్ల కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు పడ్డాయని, 2 పంటలకు సరిపడా సాగునీరు ప్రాజెక్టులలో ఉందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో 2 పంటలకు నీళ్లు విడుదల చేస్తుందని అన్నారు. వరదల వల్ల వచ్చిన ఉపద్రవంతో ఆశించిన దాని కంటే రెండు, మూడు రోజులు సాగునీరు అందించడం ఆలస్యమైందని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ రావు, ఇఇ లు వెంకటేశ్వర రావు, అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ క్రీడలను ప్రారంభించిన ఎంపీడీవో చంద్రమౌళి..



తల్లాడ, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ, వైరా, కొనిజర్ల, ఏన్కూరు మండలాల జోనల్ స్థాయి క్రీడా పోటీలను తల్లాడ ఎంపీడీవో చంద్రమౌళి ప్రారంభించారు. మంగళవారం డాన్ బోస్కో స్కూల్లో ఏర్పాటు చేసిన క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ క్రీడల చైర్మన్ ప్రసూన కుమారి, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, పీడీలు పాల్గొన్నారు.

# క్రాంతి కళాశాలలో జాతీయ సేవ వ్యవస్థాపక దినోత్సవం




వైరా, సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి ): వైరా స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ,ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సేవ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి స్ఫూర్తితో విద్యార్థులు నిజ జీవితంలో సేవా తత్పరత పెంచుకోవాలని సమాజ శ్రేయస్సు కోసం తమదైన శైలిలో ప్రతి ఒక్కరూ శ్రమించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుతోపాటుగా జ్ఞానాన్ని, సేవా గుణాన్ని పెంపొందించుకోవాలని అర్థవంతమైన, భవిష్యత్తు నిర్మాణం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వివరించారు. ఎన్ఎస్ఎస్ చిహ్నం నిరంతరాయంగా మార్పును సూచిస్తుందని, మానవజాతి సంక్షేమాన్ని కోరుకుంటుందని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామస్తుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి, గ్రామ పునర్నిర్మాణం కోసం వీలైనంత సహాయపడాలని, సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ప్రకృతి విపత్తుల సందర్భంగా సహకారాన్ని అందించాలని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని వివరించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వాడకం, ధూమపానం, మద్యపానం, వాటి వల్ల కలిగే అనర్థాలను మీ గ్రామాలలో నివాస ప్రాంతాలలో తెలియజేయాలని సూచించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ ఎస్ ఎస్పి ఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, మజీద్, వేణు,నరేందర్, నాగలక్ష్మి, చైతన్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ తిరు హృదయ దేవాలయ వార్షికోత్సవ వేడుక





సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 24: (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో నిర్మించిన మౌంట్ కార్మెల్ చర్చ్ తిరు హృదయ దేవాలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విచారణ గురువులు రెవ"ఫాదర్ గద్ద విజయభాస్కర్ ఆహ్వానం మేరకు ప్రధాన అర్చకులుగా రెవ"ఫాదర్ అగస్టిన్ సహాయక గురువులుగా రెవ"ఫాదర్ అజయ్, రెవ" ఫాదర్ తంబి, రెవ"ఫాదర్ సురేష్ హాజరై చర్చి వార్షికోత్సవ పండుగను ప్రార్థనలో నడిపించారు. గురువులకు సంఘ యువతులు కోలాట నృత్యాలతో క్రైస్తవ గీతాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేడుకకు హాజరైన గురువులను సత్కరించి ప్రేమ విందులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సుపీరియర్ రెవ" ఫాదర్ కృప, విచారణ సహాయ గురువులు రెవ"ఫాదర్ జార్నేష్, కన్యకా స్త్రీలు (సిస్టర్స్) సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు.

# పిఆర్టియు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎన్నిక

### అధ్యక్షుడిగా కొనకంచి రామ్మోహన్

### ప్రధాన కార్యదర్శిగా మద్దినేని వెంకటేశ్వరరావు



బోనకల్, సెప్టెంబర్ 24,ప్రజాజ్యోతి : పిఆర్టియు మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చిరునోముల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు వెంకటేశ్వర్లు,రంగారావు సమక్షంలో ఎన్నికల అధికారిగా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మ రెడ్డి వ్యవహరించగా సభ్యులందరు నూతన కమిటీని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కొనకంచి.రామ్మోహన్,ప్రధాన కార్యదర్శి గా మద్దినేని. వెంకటేశ్వరరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా దుర్గా ప్రసాద్ అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్వి రవికిరణ్ఉపాధ్యక్షులుగా బి.కొండలరావుమహిళా ఉపద్యక్షురాలిగా జి. ఝాన్సీమహిళా కార్యదర్సులుగా మంగతాయారు,కే బేబికార్యదర్శిగా ఏ నరసింహారావు ,జిల్లా కౌన్సిలర్లుగా ఆర్ వెంకటేశ్వర్లు,సిఎచ్ కోటేశ్వరరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గుండెపోటుతో కాంగ్రెస్ నేత వెంకటేశ్వర రెడ్డి మృతి..



తల్లాడ, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముద్దునూరు మాజీ సర్పంచ్ యరమల వెంకటేశ్వర రెడ్డి మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన అనేక పదవులను చేపట్టారు.ముద్దనూరు గ్రామపంచాయతీ సర్పంచిగా, తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల కమిటీ అధ్యక్షులగా, రైతు సమన్వయ సమితి మండల సమన్వయకర్తగా, సొసైటీ డైరెక్ట్ గా బాధ్యతలు నిర్వర్తించారు. అకస్మాత్తుగా ఆయన మృతి పట్ల పలువురు నాయకులు, సానుభూతిపరులు సంతాపం ప్రకటించారు.

# హారిక నాయుడుకి మంత్రి పొంగులేటి అభినందనలు



ఖమ్మం, సెప్టెంబర్ 24,ప్రజా జ్యోతి :జిల్లాకు చెందిన అడపా హారిక నాయుడు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని హారిక అందుకున్నారు. హారికను మంత్రి పొంగులేటి అభినందించి తన ఆశీస్సులను అందజేశారు. పదవికి న్యాయం చేయాలని సూచించారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**మద్దతు ధరపై చివరి గింజ వరకు పెసర్లను కొనుగోలు చేయాలి**

**టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్లతో చేపట్టిన స్ట్రాం వాటర్ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**



ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి:గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను అందజేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డులో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్లతో చేపట్టిన స్ట్రాం వాటర్ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు. అనంతరం తెలంగాణ కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం, హైదరాబాద్ శాఖ సహకారంతో 100 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, కాటమయ్య రక్షక కిట్ ను గీత కార్మికులకు తమ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్ల పైకి ఎక్కే గీత కార్మికులందరిని గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని మంత్రి అన్నారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా, లేదా చూడాలని, అలాగే ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలు మొదలగు అంశాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా వివరించాలని మంత్రి ఆదేశించారు.ఖమ్మం నగరంలో ఎక్సైజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులు మొదలగు వివరాలను మంత్రి ఆరా తీశారు. వైన్ షాప్ పర్మిట్ రూమ్, బార్ లను రెగ్యులర్ గా చెక్ చేయాలని, దేవాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రుల వద్ద మద్యం దుకాణాలు ఉండకుండా చూడాలని, మద్యం దుకాణాల వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగవదని మంత్రి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. కాటమయ్య రక్షక కవచం కిట్టు వినియోగం తీరుపై మంత్రి గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు.

మార్కెట్ యార్డు పరిశీలన :ఖమ్మం మార్కెట్ యార్డు లోని పెసర్ల కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. రైతులకు లాభం కలగాలనే ఉద్దేశంతో మద్దతు ధరపై పెసర్లు కొనుగోలు చేస్తున్నామని, క్వింటాల్ పెసర్లకు ప్రభుత్వం 8682 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. మార్కెట్ యార్డులో పెసర్ల కొనుగోలు పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా, ఖమ్మం మార్కెట్ యార్డులలో 2 పెసర్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 391 మంది రైతుల నుంచి 4292 క్వింటాళ్ల పెసర్లు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్ తెలుపగా, రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు పెసర్లను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి ఇటీవల వరదతో దెబ్బతిన్న ప్రకాష్ నగర్ బ్రిడ్జి ప్రాంతంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. చేపడుతున్న పనుల వివరాలు, ఇప్పటివరకు పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, సాధు రమేష్ రెడ్డి, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య,ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ హేమాలత, కార్పొరేటర్ లు, ఎక్సైజ్, ఆర్ అండ్ బి మార్కెటింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలో జోనల్ విద్యార్థులు అవస్థలు..



**టెంట్లు, చెట్ల నీడన అధికారులు, జోనల్ నిర్వహకులు..**






తల్లాడ, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ డాన్ బోస్కో స్కూల్లో తల్లాడ, వైరా, కొణిజర్ల, ఏన్కూర్ మండలాల జోనల్ క్రీడలు మంగళవారం ఏర్పాటు చేశారు. ఆయా మండలాల నుంచి విద్యార్థులు 10 గంటల లోపు స్కూల్ కు చేరుకున్నారు. కానీ నిర్వాహకులు మాత్రం పోటీలను ప్రారంభించడంలో ఆలస్యం చేశారు. దీంతో విద్యార్థులు సుమారు 12 గంటల వరకు మండుటెండలో స్కూల్ ఆవరణలో కూర్చున్నారు. కొంతమంది విద్యార్థులు నడి ఎండను తట్టుకోలేక నిరసించి అలసిపోయే పరిస్థితి నెలకొంది. విద్యాశాఖ అధికారులు, జోనల్ క్రీడల నిర్వాహకులు మాత్రం టెంట్లు, చెట్ల కింద ఉండటం గమనార్హం. ఎట్టకేలకు 12 గంటల తర్వాత క్రీడలను ప్రారంభించడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థులను గంటల తరబడి మండుటెండలో ఉంచడం పట్ల విమర్శలకు తావిస్తోంది. క్రీడల నిర్వహణ తీరుపట్ల పలువురు అసహనం వ్యక్తం చేశారు.

# రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ








ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి: ఖమ్మంలో మున్నేరు వరద బాధితులకు ఈరోజు ఖమ్మం వివేకానంద ఇన్ స్టాఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం నందు లో నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రామకృష్ణ మఠం బాధ్యులు శ్రీ పూజనా నంద స్వామీజీ పాల్గొని వితరణ కిట్లు అందజేశారు. మున్నేరు పరివాహ ప్రాంతాల లో క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయిలో నష్టం జరిగిన మరో 500 మంది( మొత్తం వెయ్యి కుటుంబాలకు) 25 కేజీల బియ్యం, కందిపప్పు, నూనె ,సబ్బులు ,సర్ఫ్, కారం, పసుపు , గిన్నెలు ప్లేట్లు, బకెట్ అండ్ మగ్గు కూడిన కిట్టును ఇవ్వడం జరిగింది. స్వామీజీ మాట్లాడుతూ ఖమ్మంలో జరిగినటువంటి ఈ విపత్తు చాలా బాధాకరమని చాలామంది నిరాశ్రయులయ్యారని వారి సహాయార్థం నిత్యావసర వస్తువులు సంబంధించిన కిట్టు ఇచ్చి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ డైరెక్టర్ శ్రీ వాసుదేవరావు గారు మాట్లాడుతూ ఖమ్మం ఇటువంటి సేవా కార్యక్రమానికి సహకరించిన రామకృష్ణ మఠానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .సంస్థ చేస్తున్నటువంటి వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు చంద్రశేఖర్ జయంతి పటేల్, రాముడు, అశోక్, రాధాకృష్ణ, రాగిణి,స్నేహ, కళ్యాణి, లలిత , మండే నరసింహారావు, చారి దుర్గాప్రసాద్ ,నున్న రవి, భద్రం, వీరభద్రం మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి:**




జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

ఖమ్మం కలెక్టరేట్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు, ఖమ్మం ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల నిర్మాణం అంశంపై, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కుంభవృష్టి వరదల కారణ ంగా ఖమ్మం జిల్లా తీవ్రంగా దెబ్బతిందని , జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలు చేపట్టి సాధారణ పరిస్థితులు పునరుద్ధరించడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, విద్యుత్తు, త్రాగునీటి సరఫరా మొదలగు వసతులను వేగవంతంగా పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. వరదల కారణంగా ప్రకాష్ నగర్ బ్రిడ్జి యధాస్థితి కోల్పోయి పక్కకు జరిగిందని , పిల్లర్లకు ఎటువంటి ఇబ్బంది లేకపోయినా స్లాబ్ పక్కకు జరిగిందని, రోడ్లు భవనాల శాఖ మంత్రితో మాట్లాడి వైజాగ్ కు చెందిన నిపుణుల కమిటీతో పరిశీలన జరిపామని, బ్రిడ్జిలో మొత్తం 24 స్పాన్ లలో 9 పక్కకు జరిగాయని, హై లెవెల్ కమిటీ సమావేశంలో ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్లకు అప్పగించామని, దీని పునరుద్ధరణకు మరో 100 రోజుల సమయం పడుతుందని మంత్రి తెలిపారు. గతంలో ఎప్పుడు మున్నేరు నది చరిత్రలో 42 అడుగులు వరద వచ్చినా రికార్డు లేదని, దీనికి అనుగుణంగా నిపుణుల కమిటీ ఇచ్చే రిటైనింగ్ వాల్ రీ డిజైనింగ్ చేయిస్తున్నామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలోకి వచ్చిన డ్రెయిన్ నీరు మళ్లీ నదిలోకి ఎలా వెళ్లాలి అనేది సర్వే చేస్తున్నామని అన్నారు. వెయ్యి కోట్లకు పైగా నిధులతో ఖమ్మం కోదాడ 31 కిలోమీటర్ ల జాతీయ రహదారి పూర్తి చేసామని, అదే విధంగా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ఉగాది వరకు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, అమరావతి జాతీయ రహదారి, సూర్యాపేట, ఖమ్మం, రాజమండ్రి జాతీయ రోడ్ల మధ్యలో 6 కిలో మీటర్ల మిగులుతుందని, దీనిని కూడా 120 కోట్లు మంజూరు చేసి జాతీయ రహదారి అమరావతి రోడ్డుకు కలుపుతున్నామని, దీనితో ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఖమ్మం ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులకు ప్రజలు సహకరించాలని, పనులు పూర్తయ్యే వరకు బ్రిడ్జిపై ఎవ్వరిని అనుమతించమని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ పరిధిలోనే 750 కోట్ల నష్టం జరిగిందని, వీటిని తాత్కాలికంగా పునరుద్దించేందుకు 25 కోట్లు మంజూరు చేస్తామని వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఖమ్మం ఆవిర్భవిస్తుందని మంత్రి పేర్కొన్నారు. లాభదాయక పంట ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని, 3 సంవత్సరాల తరువాత మంచి ఆదాయం వస్తుందని, 3 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం తరపున భారీ స్థాయిలో సబ్సిడీ లభిస్తుందని, వీటిని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో జరిగిన ఆక్రమణల తొలగింపుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. తెల్ల రేషన్ కార్డులేని రైతులకు రుణమాఫీ పథకం అమలు చేసేందుకు రైతు కుటుంబాల నిర్ధారణ సర్వే చేపట్టామని, దీని ప్రకారం అర్హులకు రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు షెడ్యూల్ ఇస్తామని అన్నారు. వరద నష్టం క్రింద కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి సహాయం అందలేదని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. నదీ బేసిన్ పక్కన ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్బన్ లో అధికంగా ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశానని మంత్రి తెలిపారు. అనంతరం పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు, సందేహాలకు మంత్రి సమాధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఆర్ ను బి సిఇ మోహన్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ సహాయకులకు త్రాగు నీటి క్వాలిటీ అవగాహనపై శిక్షణ




బోనకల్,సెప్టెంబర్ 24,ప్రజాజ్యోతి:మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోమవారం నుంచి గురువారం వరకు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు శిక్షణ నిర్వహిస్తున్నారు. మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ సదాశివకుమార్,ఎంపిడివో వీవీఎస్ సుబ్రహ్మణ్య శాస్త్రి అధ్యక్షతన 22 గ్రామ పంచాయతీల గ్రామ మంచినీటి సహాయకులకు, పంచాయతీ సిబ్బందికి నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమంలో బాగంగా రెండవ రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో త్రాగు నీటి క్వాలిటీ పై అవగాహనపై శిక్షణ ఇవ్వడం జరిగింది.సిబ్బంది పైప్ లైనుల మారమ్మత్తులు ఎలా చేయాలి,చేతి పంపు రిపేర్ ఎలా చేయాలి,గ్రామ పంచాయతీ మంచినీటి బోర్ మోటర్లు పై శిక్షణ,మంచినీటి ల్యాబ్ పరీక్షలపై అవగాహనా కార్యక్రమంన్ను అనుభవజ్ఞులైన ట్రైనర్స్ ద్వారా ప్రాక్టికల్ గా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, మధిర డివిజన్ డిఈఈ శ్రీనివాస్,ఏఈ చంద్రశేఖర్, సురేష్ పాలుగొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబ సంరక్షణ కోసం ఇన్సూరెన్స్ పాలసీ




## పాల్గొన్న అదనపు ఎంపీడీవో వివిఎస్ శాస్త్రి

బోనకల్,సెప్టెంబర్ 24,ప్రజాజ్యోతి:మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి కుటుంబ సంక్షేమం కోసం మంగళవారం ప్రత్యేక క్యాంపును అదనపు ఎంపీడీవో వివిఎస్ సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22 గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి వారి కుటుంబ సంక్షేమం కోసం పోస్టల్ ఇన్స్యూరెన్స్ ద్వారా ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కవర్ అయ్యే విధంగా పోస్టల్ ఇన్స్యూరెన్స్ పాలసీలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో వివిఎస్ శాస్త్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు వారి కుటుంబ సంరక్షణ కోసం 10 లక్షల రూపాయలు పోస్టల్ శాఖ ద్వారా ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుందని అన్నారు,వారు కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో నుంచి ఎన్నో రకాలుగా గ్రామ పంచాయతీల్లో వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనులు నిర్వహిస్తున్నారని వారి కోసం ఈ నూతన ఇన్సూరెన్స్ పాలసీ ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలి





-మొదటిపేజీ తరువాయి

సమావేశం నిర్వహించి, వారి సూచనలు తీసుకుని 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలు 604 మందికి సైకిళ్ళు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు.

పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రిల్లో మినరల్ వాటర్ ప్లాంట్ లను దసరా సెలవులు లోపు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్య, వైద్యం పట్ల సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. పాఠశాల శుభ్రం చేసేందుకు కార్మికులు లేక, విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ఇబ్బందులు గురవుతున్నామని హెడ్ మాస్టర్ లు తెలియజేసిన సమస్యను క్యాబినెట్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభించామని, అదేవిధంగా పాఠశాలను శుభ్రం చేసేందుకు ప్రతినెల విద్యార్థుల సంఖ్య అనుగుణంగా నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ విద్య కోసం టెక్నికల్ బృందం ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని, క్రీడలను సైతం తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, త్వరలో జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పిల్లలు మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షతో పాఠశాలలకు తల్లిదండ్రులు పంపుతున్నారని, వారి ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత పిల్లలకు ఉంటుందని, మనం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కష్టపడి చదువుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. చెడు అలవాట్లకు విద్యార్థులు బానిస కాకుండా దూరంగా ఉండాలని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో 5 రకాలుగా విద్య పై దృష్టి పెడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యేలా విద్యా బోధన, ఉపాధ్యాయుల హాజరుపై ప్రతి రోజూ పర్యవేక్షణ, జవాబుదారీతనంతో పేరెంట్, టీచర్స్ మీటింగ్, స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మంచి అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ ప్రైవేట్ కంటే మెరుగ్గా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు. వంద శాతం 10వ తరగతి పరీక్ష ఫలితాలు సాధన దిశగా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం 8 నుండి 10వ తరగతి చదువుతున్న కూసుమంచి మండలానికి చెందిన 102 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, పాఠశాల హెచ్ఎం వీరస్వామి, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి వార్త కథనానికి స్పందన

బోనకల్, సెప్టెంబర్ 24, ప్రజాజ్యోతి: సోమవారం ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికలో ప్రచురితమైన 'మేఘాశ్రీ హాస్పిటల్ పై చర్యలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు నిర్లక్ష్యం'అనే శీర్షికన వెలువడిన కథనానికి స్పందించిన జిల్లా వైద్యా ఆరోగ్యఅధికారి వరికూటి సుబ్బారావు మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో మేఘాశ్రీ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పలు విషయాలను జిల్లా వైద్యాధికారి వెల్లడించడం జరిగింది. హాస్పిటల్లో రెగ్యులర్ డాక్టర్ల వివరాలు పరిశీలించగా డాక్టర్లు ఎవరు అందుబాటులో లేరని, డాక్టర్లు వస్తున్నారంటూ తనను తప్పుదోవ పట్టించేందుకు వస్తున్నట్లు కాలయాపన చేశారని తెలిపారు. సుమారు గంటపాటు వేచి చూసిన డాక్టర్లు ఎవరు రాలేదని ఆయన తెలిపారు. రెగ్యులర్ డాక్టర్లు లేకపోగా తాత్కాలికి డాక్టర్లతో వైద్యం చేయిస్తున్నట్లు నిర్ధారించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా హాస్పిటల్ యొక్క అనుమతి ఒకచోట నిర్వహణ మరొకచోట ఉందని, హాస్పిటల్లో ఫార్మసీ, ఫార్మసిస్ట్ లేరని, ల్యాబ్ సౌకర్యం కూడా లేదని తెలిపారు. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొని మేఘాశ్రీ హాస్పిటల్ నీ సీజ్ చేసినట్లు జిల్లా వైద్యాధికారి తెలపడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించి నడుపుతున్న మేఘాశ్రీ హాస్పిటల్ పై చర్యలూ తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి సుబ్బారావు వెల్లడించారు.

## నేను కూడా క్రీడ జీవితం నుండి ఈ రోజు ప్రజాప్రతినిధిగా ఈ స్థాయిలో ఉన్న

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ప్రభుత్వ క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబటి ఉంది**

**జగిత్యాల :** ప్రభుత్వ క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబటి ఉందని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడల పోటీలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, నేను కూడా క్రీడ జీవితం నుండి ఈ రోజు ప్రజాప్రతినిధిగా ఈ స్థాయిలో ఉండటం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని, క్రీడారంగంలో కూడా రాష్ట్రం స్థాయిలో జిల్లాను ముందుంచే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని, క్రీడాకారులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని, క్రీడాకారులకు సంబంధించి ఎటువంటి అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని, ప్రభుత్వ క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబటి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## చేపల లోడు వ్యాన్ బోల్తా.. ఒకరికి గాయాలు

**డోర్నకల్ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో అదుపు తప్పి చేపల లోడ్‌తో వెళ్తున్న వ్యాన్ బోల్తా పడింది. పాదచారుడికి వ్యాన్ డీకొట్టడం తో తీవ్రమైన గాయాలయ్యాయి. ఖమ్మం నుంచి వరంగల్ వైపు చేపల లోడు తో వ్యాన్ వెళ్తుంది. రోడ్డు పై ఉన్న గుంతల వల్ల వ్యాన్ అదుపు తప్పి పల్టీ కొట్టిందని స్థానికులు పేర్కొంటున్నారు. వ్యాన్ లో ఉన్న చేపలు చెల్లా చెదురుగా పడటం తో చేపల కోసం జనం ఎగబడ్డారు. గాయపడిన వారిని పట్టించుకోకుండా చేపలకోసం ఎగబడ్డారు. ఘటన స్థలానికి పోలీస్ లు చేరుకొని జనాలను చెదరగొట్టి ట్రాపిక్ ను అదుపులోకి తెచ్చారు

## పెసల కొనుగోళ్లు పరిశీలించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవా ఆకస్మిక తనిఖీలు చేసారు. పెసల కొనుగోలు కేంద్రం వద్ద కొనుగోళ్లు పరిశీలించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర విషయంలో మార్కెట్ అధికా రు లు అప్రమత్తం గా ఉండాలి. ఖమ్మం మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా అప్ గ్రేడ్ చేస్తాం. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలు గిట్టుబాటు కు అమ్ముకోవడం లో మా ర్కెట్‌లో సౌకర్యాలు ఉండాలి. .రైతులు ప్రయోజనాల విషయంలో రాజీ పడొద్దని అన్నారు.

## మునిసిపల్ మీటింగ్‌లో బీఆర్ఎస్ నిరసన

**వరంగల్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు బీ ఆర్ ఎస్ కార్పొరేటర్లు నిరసనకు దిగారు. మేయర్ గుండు సుధారాణి వైఖరికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శించారు. మంగళవారం కౌన్సిల్ మీటింగ్ సందర్భంగా బీఆర్ఎస్ నిరసన పర్వం కొనసాగింది. కార్పొరేటర్లకు నిధులు కేటాయించడంలో పక్షపాతం వహిస్తున్నారని ఆందోళనకు దిగారు. అన్ని డివిజన్లకు సమాన న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. పోలీసులు నచ్చచెప్పడంతో కార్పొరేటర్లు కౌన్సిల్ హాల్ లోకి వెళ్లారు.